

— గోపీకృష్ణ

భోరున కురుస్తున్న వర్షం—

చీకటి పొరలలోంచి ఆకాశంలో తెరలు తెరలుగా నల్లని మబ్బులు మెరుపుల వెలుగులో కదిలిపోతూ కనిపిస్తున్నాయి.

ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే వుంది.

ఉదయం నుంచి సాంబమూర్తి ఆలోచిస్తూనే వున్నాడు. వర్షం తగ్గటం లేదు—అతని ఆలోచనలు ఆగడం లేదు.

అతని ఆలోచనకు కారణం ముత్యాలు. ముత్యాలు కడిగిన ముత్యంలా వుంటుంది. ఆమె



# అంధకారం

అందం విరిసిన మందారం. ఆ అందాన్ని చాలా రోజుల నుంచి సాంబమూర్తి చూస్తూనే వున్నాడు. ఆమెను గమనిస్తూనే వున్నాడు.

అతని చూపులు ముత్యాలు గమనించ లేదు—గ్రహించుకో లేదు. అందుకు అవకాశం ఆమెకు లేదు. అసలు తను యెంత అందంగా వుంటాను అని ఆమెకే తెలీదు. ఎప్పుడూ తన రూపాన్ని చూసుకోలేదు. దేవుడు అన్నీ యిచ్చి....ఏదో ఒక లోపం పెడు తూనే వుంటాడు. ఆ లోపం—ముత్యాలుకి చూపు లేకపోవడం.

పుట్టుకతోనే గుడ్డితనంగా పుట్టి, ఈ గుడ్డి ప్రపంచంలో గుడ్డిగా బ్రతికేస్తోంది. ఓ ఏడాది క్రితం కోటిగాడితో పెళ్ళి జరిగింది. కోటి

గాడు ఆమెను జాలితో చేసు కున్నాడో లేక ప్రేమతో చేసు కున్నాడో తెలీదు.

పెళ్ళయిన మర్నాడే పెళ్ళాన్ని కాపురానికి తీసుకొచ్చేశాడు. అతని కాపురం—సాంబమూర్తి పెరట్లో గొడ్లపాక పక్క చిన్న పూరి పాకలో. గత పదేళ్ళుగా అదే పాకలో వాడి నివాసం. సాంబ మూర్తి దగ్గర వాడు పాలేరు.

ముత్యాలును మొదటి సారిగా చూసిన సాంబమూర్తి కళ్ళు-ఆమె వళ్ళంతా తడిమాయి. తరువాత ఆమె గుడ్డిదని తెల్సుకొని, ధైర్యం గానే చూసేవాడు. ఆమె తడికెల చాటున స్నానం చేస్తూంటే మిద్దె మీద నుంచి సాంబమూర్తి ఆమె నగ్నశరీరాన్ని చూసిన సందర్భాలు కూడా వున్నాయి. అలా చూస్తు న్నప్పుడు సాంబమూర్తికి వేడెక్కి పోయి, కైపెక్కి పోయి ఆమెను వాటేసు కోవాలనిపించేది. కాని ఎలా సాధ్యపడుతుంది? యింట్లో భార్య పార్వతి అడ్డు. ముత్యాలు మొగుడు కోటిగాడు అడ్డు. ఈ అడ్డంకులు లేకుండా వుంటే ముత్యాలును ఏనాడో స్వంతం చేసు కొనేవాడు. ఆ అవకాశం చాలా కాలం తరువాత అతనికి కలిగింది.

ప్రస్తుతం సాంబమూర్తి వంటరి వాడు. పెళ్ళాం పురిటికని పుట్టింటికి వెళ్ళింది. అతనికి పెళ్ళయ్యి ఆరేళ్ళ వరకూ పిల్లలు పుట్టలేదు. ఆరేళ్ళ తరువాత పార్వతి కడుపులో కాయ—సాంబమూర్తి తండ్రి కాబోతున్నాడు. అతనికి చాలా సంతోషంగా వుంది. యిన్నేళ్ళ తరువాత తను తండ్రిని కావాలనే కోరిక తీరబోతుంది. కానీ కొన్నాళ్ళుగా వున్న ఈ ఒక్క కోరిక-అంటే ముత్యాలుని స్వంతం చేసుకోవాలన్న కోరిక తీరడం లేదు.

కోటిగాడు తన కోసం ప్రాణం అయినా యిస్తాడు కాని, పెళ్ళాన్ని మాత్రం ఎలా యివ్వగలడు?

సాంబమూర్తికి ఆడదంటే కొత్త కాదు. పెళ్ళి కాకముందు యిద్దరు, ముగ్గురు ఆడవాళ్ళతో పరిచయం వుంది. పెళ్ళి అయ్యాక మరో నలుగురితో సంబంధం వుంది. అతన్ని కోరి ఏ ఆడదీ రాలేదు గానీ కావాలని అతను వెడ గొట్టినవారు మాత్రం ఎక్కువే. ఆశించిన ఆడదాన్ని పొందకుండా వదలలేదు.

అతని ఆలోచనల్లో ముత్యాలు నిలిచిపోయింది. ఆమెను చూసిన దగ్గర్నుంచి ఒక విధమైన 'వెర్రి' అతనిలో పెరిగిపోయింది. ఆ

'వె(్రి' పెరిగి....పెరిగి చివరికి పిచ్చి పట్టేలా వుంది. ఈ పిచ్చి గత ఆరునెలల నుంచి ముదిరి పోయింది. ఆరగాలి లేక ఉక్కపోతతో చచ్చి పోతున్నాడు. నిద్ర కరువై....కోరికలు బరువై కళ్ళ ముందు మైకం కమ్మేసింది.

కోటిగాడి మీద ఈ మధ్య సాంబమూర్తికి విపరీతమైన ప్రేమ పెరిగిపోయింది. ఇదివరలో ప్రతి విషయానికి వాడిమీద విసుక్కునే వాడు. వాడు సర్దాపడి పట్నం వెళ్ళి సినిమా చూస్తా నన్నా ఒక్కపూట శెలవు యిచ్చేవాడు కాడు. అటువంటిది వాడికి పెళ్ళయి నప్పటినుంచీ విపరీతమైన అభిమానాన్ని చూపిస్తున్నాడు.

నిజానికి ఆ ప్రేమ — అభిమానం కోటిగాడి మీద కాదు— ముత్యాలు మీద. ఆ విషయం తెలివి పిచ్చి కోటిగాడు—'అయ్యగారు సానా మంచోడు' అంటూ పెళ్ళానికి చెపుతుండేవాడు, పొగుడుతుండేవాడు. ముత్యాలుకి ఆ మాటల్నిబట్టి సాంబమూర్తి భగవంతుడిలా అనిపించేవాడు.

వర్షం ధారాపాతంగా కురుస్తూనే వుంది. తగ్గే సూచన కనిపించడం లేదు. సాంబమూర్తి మిద్దెమీద అసహనంగా కదులుతున్నాడు. మధ్య మధ్య పెరటివేపునున్న గుడిసెవేపు చూస్తున్నాడు. ఆ గుడెసెలోంచి గాలికి అల్లాడుతున్న దీపం కనిపిస్తోంది.

'ఈ సమయంలో కోటిగాడు పట్నంలో ఏమిచేస్తుంటాడు?' చేతి వాచీ చూసుకున్నాడు సాంబమూర్తి. ఏడుగంటలవుతోంది.

కోటిగాడు వెళ్ళిన పని జరగదు—జరగదని తనకి తెలుసుండే పట్నం పంపించాడు. రేపు ఉదయానికిగానీ రాడు. రాత్రి ఏడు-ఎనిమిది గంటల మధ్య వచ్చేస్తాడని ముత్యాలుతో చెప్పాడు. తనే అలా చెప్పాడు కోటిగాడితో. "పని అయిన వెంటనే వచ్చెయ్. రాత్రి ఏడుగంటలకల్లా యిక్కడకు రావాలి" అన్నాడు. కానీ కోటిగాడు రాడు.

మొగుడు తప్పకుండా ఏడు గంటలకల్లా వచ్చేస్తాడని ముత్యాలు నమ్మకం.

పెళ్ళి—య్యాయాక మొగుడ్ని వదిలి ఒక్క రాత్రి కూడా వుండ లేదు ఈ రాత్రి వంటరితనం.... ఎందుకో భయంగా వుంది.

సాంబమూర్తి మరోసారి వాచీ చూసుకున్నాడు. ఏడూ పదిహేను.

కోటిగాడు తిరిగిరాడని తనకు తెలుసు. పట్నంలో ఈ పాటికి

వాడు ఏ పిన్మానో చూస్తూ వుంటాడు. పిచ్చి వెధవ! సాంబమూర్తి ఒక్కసారి గుండెలనిండా వూపిరి పీల్చుకున్నాడు. తృప్తిగా నిటూర్చాడు.

మరో పావుగంట గడిపేశాడు. ఇంతకంటే మించిన అవకాశం యికరాదు.

తనింట్లో భార్యలేదు.

ఆమె యింట్లో మొగుడులేడు.

ఇద్దరికీ-ఒంటరితనం-ఏకాంతం-అవకాశం.

ఆమె ఒప్పుకుంటుందా?

ఉహూఁ.. తెలీకూడదు. తెలిస్తే అల్లరవుతుంది. ఆమెకు తను సాంబమూర్తినన్న విషయం తెలీకుండా తను తెలివిగా ప్రవర్తించాలి.

సాంబమూర్తి మెల్లిగా కదిలాడు. ఎందుకో అడుగులు తడబడుతున్నాయి. పెరటి గుమ్మం దాటి పూరి గుడిసెవేపు నడుస్తున్నాడు. మీద సన్నగా వర్షపు చినుకులు పడుతున్నాయి.

గుడెసె ముందు ఆగిపోయాడు.

లోపల నడిమధ్య తాటిగుంజకు ఆనుకొని కూర్చొనుంది ముత్యాలు.

అడుగుల చప్పుడుకు-"ఎవరు?" అంది. సాంబమూర్తినుంచి సమాధానంలేదు.

"మావాఁ!" పిలిచింది.

"ఉఁ" అనగలిగాడు.

ముత్యాలు ఆనందంతో గుమ్మంవేపు రాసాగింది.

సాంబమూర్తి ఆమెకు ఎదురెళ్లాడు. ఆమె భుజం చుట్టూ చేయి వేశాడు.

ఆ స్పర్శ అతని ప్రతి పథంలో సరిగమలు ఆడుతోంది. అంత దగ్గరగా ఆమె అందం..అతనిలో ఉద్రేకం ఉధృత మవుతోంది. ఆమె వూపిరిలో వెచ్చదనం వెడెక్కిస్తోంది.

"ఏంది మావాఁ! తడిసిపోనావు.. తుడుసుకో!" ముత్యాలు దండెంమీద గుడ్డ అందించింది.

సాంబమూర్తి మౌనంగా తుడుచుకున్నాడు.

పాపం! గుడ్డిది వచ్చింది తన మొగుడే అనుకొంటోంది...నవ్వుకున్నాడు కానీ ఏ మూలో భయంగానే వుంది.

"అన్నం పెట్టమంటావా?"

"వద్దు" బయట గాలి హోరులో అతని కంఠం స్పష్టంగా ఆమెకు వినిపించడంలేదు. అతను కూడా సాధ్యమైనంత వరకూ కోటిగాడి కంఠాన్ని అనుసరించడానికి ప్రయత్నిస్తున్నాడు.

"నువ్వీయాల రావేమో అనుకున్నా....ఎల్లిన పని అయినాదా? మాటాడవేంటి మావాఁ?"

"ఉఁ....ఆఁ."

ఆమెను రెండు చేతుల దగ్గతో

రకు తీసుకున్నాడు. ఆమె అడ్డు చెప్పలేదు. గువ్వలా అతని గుండెల మీద వాలిగి పోయింది.

మంచం వేపు నడిపించాడు

ఆకాశంలో ఉరుములు.... మెరుపులు.... వర్షం... ఈదురు గాలి.... వణికించే చలి.

కిరసనాయల్ దీపం గాలికి రెపరెపలాడుతోంది.

ఎందుకో ఆ స్పర్శ కొత్తగా ఉందామెకు. మీద బట్టలు వేరు పడిపోతున్నాయి. అతను ఆమెను నలిపేస్తున్నాడు.

'ఎందుకు? ఎందుకీ ఉద్రేకం? ఎప్పుడూ ఇలా ప్రవర్తించని తన మావ ఇప్పుడు ఇలా ప్రవర్తిస్తున్నాడేంటి?'

ఏదో కొత్తగా ఉంది.

ఒంటిమీద నూలుపోగులేకుండా అతను ఇంకా హత్తుకుపోతూ.... కుక్కి మంచం బరువు మోయలేక నులక పట్టెలు తెగిపోతూ, ఆమె పెదవులు చిట్లిపోతూ, శరీరం నలిగిపోతూ... పెదాలు కలుసుకున్నప్పుడు గుప్పున తమలపాకుల వాసన.

'ఇదేమిటి—ఇవ్వాళ ఈ మార్పు....తన మావేనా?'

ఆ వూహ రాగానే ముత్యాలు "మావా....మావా?" అని పిలిచింది గింజుకులాడుతూ.

ఆ పిలుపుకు బదులు లేదు.

షరలా పిలిచింది. కాదు—అరచింది.

సమాధానం శూన్యం.

ఆమెలో అనుమానం బలపడుతోంది.

కదలబోయింది. కాని - అవకాశం లేదు.

లేవబోయింది—పైన బరువు... ఆ బరువులో తేడా. వణికిపోయింది.

ఏదో అరుస్తోంది. 'ఎవరు నువ్వు?' అడుగుతోంది? గింజుకుంటోంది.

ఐదు నిమిషాలు అనంతరం మంచం మీంచి లేచాడతను.

ఆమె ఏడుస్తోంది.

అతను మౌనంగా బయటకు నడిచాడు.

బయట వర్షం తగ్గింది. ఆకాశం ప్రశాంతంగా వుంది.

ఇప్పుడు అతనికి ఎంతో తృప్తిగా వుంది. ఆనందంగా వుంది. ఇన్నాళ్ళకు తన కోరిక తీరిందనే సంతోషంగా వుంది.

'పాపం! గుడ్డిది మోసపోయింది. ముందు అనుమానించలేకయింది. అయినా తను అగలేదు. భయపడలేదు. సాధించాడు. ఆ క్షణంలో దేశంలో వున్న ఆడ

వాళ్ళంతా గుడ్డివాళ్ళయితే బావుణ్ణు- అనుకున్నాడు. ఆమె గుడ్డితనం తనకి బాగా సహకరించింది.'

సాంబమూర్తి మనసు గాలిలో తేలిపోతోంది. ఆకాశంలో మబ్బులు కదు నిశ్చలంగా వున్నాయి క్రింద నేల తడిగావుంది. చిత్తడి చిత్తడిగా బురద.

ఇంట్లోకి నడిచాడు.తన గదిలో మంచంమీద పడి ఆనందంగా పొర్లాడు. కొంచెంసేపు కూని రాగం తీశాడు. ఆ తరువాత 'చెల్లియో....చెల్లకో' అంటూ ఎత్తుకున్నాడు.

ఆటు తరువాత ఎందుకో అను మానం వచ్చింది. ఆలోచన్లు మెద దులో గి పెడుతున్నాయి. మంచం మీద స్థిరంగా వుండలేకపోయాడు.

'కొంపదీసి ముత్యాలుకి తన మీద అనుమానంలేదు కదా? లేదు, రాదు! తనెవరో ఆమెకెలా తెలు స్తుంది? అది గుడ్డిది. చూడలేదు. అందులోనూ తను మాట్లాడింది చాలా తక్కువ. ఈ విషయం కోటిగాడికి చెపితే?

ఎలా చెపుతుంది? 'నేను చెడి పోయాను మావోఁ' అని మొగు డుతో ఎలా చెప్పగలుగుతుంది?

ఇది పవిత్రమైన భారతదేశం. ఆడది చెడినా చెప్పుకోలేదు. అందరూ పతివ్రతలే! సీత, అన సూయ, అరుంధతి వారసులు.... కనుక మొగుడికి తెలియకుండా ఆడది చెడిపోతే....తన సంగతి మొగుడితో చెప్పుకోలేదు.

అలా చెపితే అది ఆమె కాపు రానికే ముప్పు. చేతులారా ఎవరూ ముప్పు తెచ్చుకోరు. కనుక ఇది బయటపడదు.'

అలా అనుకున్నాక సాంబ మూర్తి గుండెలు కుదుటపడ్డాయి. అయినా మనసు నిలకడగా లేదు. మంచం దిగి బయట వరండాలోకి వచ్చాడు. లైటు వేశాడు.

ఎందుకో రోడ్డుమీద పరిగెత్తా లనిపిస్తోంది. చాలాసేపు అక్కడ నిలబడిపోయాడు. ఆకాశంలోకి చూశాడు. నల్లటి మబ్బులు దట్టంగా పట్టేసి వున్నాయి.

ఏ క్షణానైనా మరలా వర్షం రావచ్చు!

"అయ్యగారు!" అనే పిలుపు- పిలుపు లాటి అరుపు. ఉలిక్కిపడి చూశాడు.

కోటిగా డనుకున్నాడు.

కాదు-పోస్టుబంట్రోతు.

చెక్క గేటు తోసుకుంటూ లోపలికి వస్తున్నాడు.

'ఈ రాత్రి సమయంలో వీడు రావడం ఏమిటి?'

(మిగతా కథకు 63వ పేజీ చూడండి)

(అంధకారం.......................................32వ పేజీ తరువాయి)

"అయ్యగారూ!....మీకు టెలిగ్రాం" అన్నాడు.

ఆశ్చర్య పోయాడు. "టెలి గ్రామా!....నాకా?" అన్నాడు.

"మీకే సార్!"

టెలిగ్రామ్ అందుకున్నాడు.

చదివాడు. చేతులు వణికాయి.

'పార్వతి సీరియస్. స్టార్ట్ యిమిడియట్లీ.'

మతి పోయిందతనికి. పార్వతికి-పార్వతికి ప్రాణాపాయమా? ఏం జరిగింది? అతనిలో కంగారు.... భయం....వున్నపాటున యింటికి తాళం పెట్టి బయల్దేరాడు.

అప్పటికే సమయం తొమ్మిది కావొస్తోంది. త్వరగా వెళితే పట్నం వెళ్ళే చివరి బస్ దొరుకుతుంది. అది దాటితే రేపు ఉదయం వరకూ బస్ లేదు.

బస్టాండు వేపు పరుగు తీశాడు. కదిలిపోతున్న బస్‌ని అంది పుచ్చుకున్నాడు. ఆయాసంతో సీట్లో కూలబడిపోయాడు. శరీరమంతా చెమట పట్టేసింది. టిక్కెట్ తీసుకున్నాడు.

అతనికంతా అయోమయంగానే వుంది-ఆందోళనగా వుంది. పార్వతి నెలల మనిషి—యివ్వాళో రేపో ప్రసవించే సమయం. కాన్పుగాని కష్టం అయిందా? పార్వతి తనకి దక్కదా?

సాంబమూర్తికి దుఃఖం వచ్చింది. భోరున ఏడవాలనిపించింది.

పది నిమిషాల క్రితం ఎంత ఆనందంగా వున్నాడో యిప్పుడంత విషాదంగా వున్నాడు.

అప్పుడు ఆనందంతో పరిగెత్తాలనిపించింది. పరిగెత్త లేదు.

ఇప్పుడు విషాదంతో పరుగు తీస్తూ అనుకున్నాడు. పరిగెత్త లేదు.

ఎందుకో భార్యమీద విపరీతమైన ప్రేమ. పార్వతి కడుపుతో వున్నప్పట్నించీ ఆ ప్రేమ, పిచ్చి ప్రేమగా మారిపోయింది. ఆమె నిజంగా దూరమైతే సాంబమూర్తి పిచ్చివాడై పోతాడు.

అతని కళ్ళముందు పార్వతి రూపం....ఆరిపోతున్న దీపంలా వుంది—దీనంగా వుంది.

ముత్యాలుగాని మరే ఆడదిగాని అతనికి కనిపించడంలేదు.

పట్నం చేరుకొనేసరికి రాత్రి పదిన్నర అయింది. మావగారి యింటికెళ్ళేసరికి మరో పావుగంట గడిచిపోయింది.

యింటికి తాళం వేసివుంది. ప్రక్కింటి వాళ్ళు హాస్పిటల్ అడ్రసు చెప్పారు.

అదురుతున్న గుండెలతో.... వణుకుతున్న కాళ్ళతో హాస్పిటల్ లోకి అడుగుపెట్టాడు.

ఎటువంటి భయంకరమైన దృశ్యం చూడవలసి వస్తోందోనని భయంగా వుంది.

లేడీస్ వార్డులోకి ప్రవేశించే సరికి మావగారు ఎదురొచ్చారు. అక్కడ యింకా చాలామంది బంధువర్గం వున్నారు.

మావగారి మొహంలో ఎటువంటి ఆందోళన కనిపించకపోయే సరికి తేలిగ్గా నిట్టూర్చాడు. "ఏం జరిగింది?" అడిగాడు.

"గండం తప్పింది.... కాన్పు కష్టమైంది. మైనర్ ఆపరేషన్ చేయవలసి వచ్చింది. తల్లీ, బిడ్డా కులాసాగానే వున్నారు."

సాంబమూర్తిలో విచారం తిరిగి ఆనందంగా మారిపోయింది.

తను తండ్రి అయ్యాడు. ఆ ఊహే ఎంతో సంతోషంగా వుంది.

"ఆడపిల్లా, మగ బిడ్డా?" అడిగాడు.

"ఆడపిల్ల. ముద్దువుగాని పద."

సాంబమూర్తి కదిలాడు.

బెడ్ మీద అలసటగా పడుకుంది పార్వతి. ఆమె వేపు ప్రేమగా చూశాడు.

ఆమె పక్కమీద.... ఎర్రటి శరీరంతో పసి పాప.... నెత్తురు గడ్డలా వుంది. చిన్నగా కదులుతోంది.

సాంబమూర్తి ఆత్రుతగా పసి దాని మొహంలోకి చూశాడు. యింకా పూర్తిగా కళ్ళు తెరవని ప్రాయం.

పార్వతి కళ్ళలో నీళ్ళు.... చెంపలమీదుగా జారుతున్నాయి.

"ఏడవకు పార్వతి.... గండం తప్పిందిగా! మరేం పర్లేదు!" ఓదార్పుగా అన్నాడు.

"అదికాదండి.... మన పాపకు.. పుట్టుకతోనే కళ్ళు లేవండి.. గుడ్డిది."

సాంబమూర్తి తలమీద వేయి పిడుగులు పడి.... లక్షచెక్కలై .... కోటి ముక్కలుగా చీలిపోయినట్లు...

అతని కళ్ళముందు ముత్యాలు కనిపిస్తోంది.

తన బిడ్డ పెరిగి పెద్దదై ...తన లాంటి వాడు....తన లాంటి కామాంధుడు....తను ముత్యాల్ని ఆశించినట్లు—ఎవడైనా ఆశించినట్లయితే....?

దాని గతేమిటి?

సాంబమూర్తి కూలబడిపోయాడు. •